www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 18, అక్టోబర్ 2024 పేజీలు: 04

# ఉమా మహేశ్వర కొండల్లో జాలువారుతున్న జలపాతం

## కనువిందు చేస్తున్న ఉమామహేశ్వర కొండలు

- ప్రకృతి అందాలను వీక్షిస్తున్న భక్తులు
- కొండ చరియలు విరిగే అవకాశం..
- తగిన చర్యలు తీసుకుంటున్న దేవస్థాన కమిటీ చైర్మన్ ఆలయ సిబ్బంది



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ అక్టోబర్ 17:

నాగర్ కర్నూలు జిల్లాలో గత మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.దఈ నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో నల్లమల్ల కొండపై వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు గురువారం మధ్యాహ్నం భారీగా వర్షం కురిసింది.దీంతో క్షేత్రం కొండపై నుంచి జలపాతం కిందకు దూకుతుండటంతో.. జలపాతాన్ని తలపిస్తుంది. ఈ జలపాతాన్ని చూసేందుకు మిగతా 2లో..



# వాల్మీకి మహర్షికి ఎమ్మెల్యే వంశీకృష్ణ నివాళులు

వివరాలు 02లో..

## కాంగ్రెస్ హయాంలో

# రైతే రాజు..

## ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే సహించేది లేదు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2వ పేజీలో..



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజు



**పాలకుర్తి, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-అక్టోబర్ 17:**

రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హెచ్చరించారు. గురు వారం మండలంలోని పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో, తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తొర్రూరు లో, ఐకెపి ఆధ్వర్యంలో అయ్యంగారి పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఎస్వినీ రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయా లన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభు త్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావా లని రైతులకు సూచించారు. కాంత అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల చైర్మన్లు గోనే మైసిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ పిడ వసంత, డిసిఎస్ఓ సరస్వతి, డిసిఓ రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండ ల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపో తుల వేణు, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం పిట్టల నరేందర్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు గిరగాని సుధా రాణి, మండల కార్యదర్శి ప్రమీల, తొర్రూరు సొసైటీహొసీఈఓ మాసంపల్లి రణధీర్, పాలకుర్తి సొసైటీ అకౌంటెంట్ మధుకర్ సిసి కారుపోతుల వెంకటేశ్వర్లు తో పాటు సొసైటీల డైరెక్టర్లు సుధాకర్, ప్రభాకర్, చింతం వెంకన్న, ఐకెపి సీఏలు, సొసైటీ, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.







## వాల్మీకి మహర్షికి ఎమ్మెల్యే వంశీకృష్ణ నివాళులు

(మొదటిపేజీ తరువాయి..)

గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సాహాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్స్ ఇప్పుడు వంశీకృష్ణ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడు తూ మన సంస్కృత ఆదికవి, శ్రీ రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ. శ్రీ రామాయణాన్ని మహా కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశిం చిన మహెూన్నతలు మహర్షి వాల్మీకి అని కొని యాడారు. ప్రజా ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారిక సాంస్కృతిక కార్యక్రమంగా నిర్వహిస్తోన్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వాల్మీకి సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం..

● తల్లి, బిడ్డ క్షేమం

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 17:** పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణీ ఆస్పత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్సు లోనే ప్రసవించిది.. వివరాల్లోకి వెళ్తే తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ గిత్త సరితకు గురువారం పురిటి నొప్పులు మొదలయ్యాయి.. దీంతో కుటుంబ సభ్యుల నుంచి సమాచారం అందుకున్న 108 సిబ్బంది సకాలంలో ఆ గ్రామానికి చేరుకొని గర్భిణుని తీసుకొని వర్ధన్నపేట హాస్పిటల్ కు బయల్దేరారు. మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు తీవ్రం కావడంతో 108 అంబులెన్సు వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి బాబును మెడకు బొడ్డుతాడు వేసుకొని రాగా పైలెట్ రమేష్, ఈఎంటి ఉదయ్ కుమార్ బాబు మెడకున్న బొడ్డు తాడు తీశారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం తల్లి బిడ్డను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి వర్ధన్నపేట చేర్చారు. తల్లి బిడ్డ ప్రాణా లతో కాపాడిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణను ఉమ్మడిగా అడ్డుకోవాలి

● ఎస్సీ వర్గీకరణ పై అద్దంకి దయాకర్ తన వైఖరిని తెలపాలి!

● మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు గోరేటి సూరి!!

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 17:**

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణపై అద్దంకి దయాకర్ తన వైఖరిని తెలియజేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు గోరేటి సూరి డిమాండ్ చేశారు స్థానిక జిల్లా కేంద్రంలో ఒక ప్రత్యేక మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు. బీఎస్పీ పార్టీ. మేధావి వర్గాలు. అనేక ఉద్యమాలు నిర్వహిస్తుంటే అద్దంకి దయాకర్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు వర్గీకరణను అడ్డుకునే వరకు ప్రాణ త్యాగాల కైనా సిద్ధపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు మాల మాదిగల పట్ల చిచ్చు పెట్టకుండా రిజర్వేషన్ పెంచాలని ఉన్న రిజర్వేషన్లోనే కొట్టుకు చావండి అని పద్ధతిలో బిజెపి ప్రభుత్వం వ్యవహరించిందని రాబోయే రోజుల్లో బిజెపిని తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించిన వర్గీకరణ వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు చంటి సత్తి వెంకటేష్ మల్లేష్ కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 17**

కొడకండ్ల మండల కేంద్రంలోని బయ్యన్న రిజర్వాయర్లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ఉమామహేశ్వర కొండల్లో జాలువారుతున్న జలపాతం

(మొదటిపేజీ తరువాయి..)

సందర్శకులు పెద్ద ఎత్తున వస్తున్నారు.అటవీ కొండలనుంచి జాలువారుతున్న ఈ జలపాతాన్ని చూసిన భక్తులు మైమరచిపోతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఆ ప్రకృతి అందాలను తమ మొబైల్ ఫోన్లలో బంధిస్తూ తృప్తి పడుతున్నారు.అయితే విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలపాతం భారీగా వస్తున్న తరుణంలో కొండ చర్యలు విరిగి పడే అవకాశం ఉందని ఆలయానికి వచ్చిన భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున భక్తులు ఎవరు అతి ఉత్సాహం చూపకుండా జాగ్రత్త పడాలని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు భక్తులకు సూచనలు చేస్తున్నారు.అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ సంవత్సరంలో ఇప్పటికే మూడు నాలుగు సార్లు జాలువారుతున్న జలపాతంలా వర్షాలు వస్తున్నాయని కొండ చర్యలు కొండ చర్యలు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రణాళికలు చేస్తామన్నారు.ఆలయం వద్ద ఈవో శ్రీనివాసరావు, కమిటీ డైరెక్టర్లు పవన్ కుమార్, వాడకట్టు వినోద్, అర్చకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.





## మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం : మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 17

గ్రామాలలో చేతిపంపులను మరమ్మతులు చేసి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ శాఖ ఎస్ఈ ఎ.సురేందర్ అన్నారు. గురువారం తొర్రూరు,పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సక్రమంగా అందించేందుకు గ్రామానికి మంచినీటి సహాయకులను నియమించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే తొర్రూరులో మంచినీటి సహాయకునికి 4 రోజులపాటు చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై శిక్షణ అందించి వాటి మరమ్మత్తులపై అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేపిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తయిన తర్వాత ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈఈ లు పి.వెంకటేశ్వర రెడ్డి, యాకుబ్ పాషా,నిశాంక్,మంచి నీటి సహాయకుల జిల్లా శిక్షకుడు ఎండి అబ్బాస్ పాల్గొన్నారు.

## అసమాన కాలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 17



అసమాన కాలం యోధుడు తొలి తరం జర్న లిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆ దర్శంగా తీసు కొని ప్రజల సమస్యల పరి ష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ తొర్రూరు మండల సభ్యుల ఆధ్వర్యంలో ఆసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని... ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు సర్వి నాగరాజు, వేర్పుల మహేందర్, సభ్యులు చీకటి వీరన్న, మహంకాళి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్

### కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య




నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

నవంబర్ 5వ తేదీన జరగబోయే ఆటో డ్రైవర్ల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన.. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. నంది నగర్ కెసిఆర్ నివాసంలో తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో నవంబర్ 5వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే మహాధర్నా పోస్టర్ ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మీకు ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మీ సమస్య పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలయ్యేలా ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ఆటో యూనియన్ నాయకులు, శాతం రమేష్, హైమద్, రామకృష్ణ, పరశురాములు, పెద్దిరాజు ప్రదీప్, శ్రీనివాస్, బషీర్, ప్రశాంత్ బాబు, శ్రీరామ్ కిషోర్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం నేటి యువతకు ఆదర్శం

### కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యవులా రామకృష్ణ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 17:



మహర్షి వాల్మీకి జీవితం నేటి యువతకు ఆదర్శమని, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యవులా రామకృష్ణ అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్బంగా కంటోన్మెంట్ 5వ వార్డు వాల్మీకి నగర్ లో గల వాల్మీకి ఆలయంలో సమాజ్ నాయకులు సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ హాజరై మహర్షికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఆదికవిగా సుప్రసిద్ధుడని, ఆయన జీవితం నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగా చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు ధర్మ బద్ధంగా ఉండేందుకు, జాలీ కరుణతో కూడిన జీవితాన్ని గడిపేందుకు దోహదపడతాయని సూచించారు. కార్యక్రమంలో సతీష్, రణవీర్, సుశీల్, లడ్డు, వినోద్, ప్రదీప్,




## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొసీడింగ్ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 17

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బుడ్డ తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రోసిడింగ్ లను అచ్చంపేట శాసనసభ్యులు డా,, వంశీకృష్ణ ఆదేశాల మేరకు పంపిణి చేస్తున్నా అచ్చంపేట యూత్ కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు ముడావత్ శ్రీనివాస్ నాయక్ బుడ్డతాండ పంచాయితీ కార్యదర్శి లహరి, బుడ్డతాండ కాంగ్రెస్ పార్టీ నాయకుల శంకర్,గోపాల్, టాక్యానాయక్,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## నిష్ట నియమాలతో అమ్మవారిని పూజించి భద్రాచలంలో ఘనంగా నిమజ్జనం

### శ్రీ భద్రాద్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, వడిబియ్యం సమర్పించిన రామారావు దంపతులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 17:





శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని 16 రోజులు నిష్ట నియమాలతో అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం, అమ్మవారిని భద్రాచలంలోని గోదావరిలో నిమజ్జనం చేయడం జరిగిందని, బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... న్యూ బోయిన్ పల్లి చిన్న తోకటలోని సంజీవయ్య నగర్ లోని శ్రీదేవి చిన్నపోచమ్మ దేవాలయంలో అమ్మవారిని నిష్ఠ నియమాలతో కొలిచి, ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాదం నిర్వహించి, గురువారం నాడు భద్రాచలంలోని శ్రీ భద్రాద్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత, అమ్మవారిని గోదావరిలో నిమజ్జనం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజు, బబ్లు, ఆనంద్, సాయిరాజు, నరేందర్, కిట్టు, సాయి, భవాని, సత్యమ్మ, సులోచన, సోనీ, దేవి, లక్ష్మీబాయి, పావని, అక్షయ, లక్ష్మి, కైలాష్, త్రిఅంబికా, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, హాస్టల్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ అక్టోబర్ 17**

నాగర్ కర్నూలు జిల్లా పరిధిలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ కళాశాల వసతి గృహాల్లో కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఫిరంగి ఆదేశాలతో నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి అన్ని హాస్టల్స్ మరియు కళాశాల వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో కొమరం భీమ్ 84వ వర్ధంతిని నిర్వహించడం జరిగినది. కొమరం భీం పటాన్ని ఏర్పాటు చేసి పూలదండతో సత్కరించే నివాళు లర్పించడం జరిగినది. అదేవిధంగా ఆదివాసు హక్కుల కోసం ఆయన చేసిన కృషిని



కొనియాడుతూ సమాజం పై వారికి ఉన్న ఆలోచనలను విధి విధానాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల లింగస్వామి అదేవిధంగా ఉపాధ్యాయ బృందం, 4వ తరగతి ఉద్యోగ బృందం పాల్గొనడం జరిగినది.



# సాయి నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వార్డు కౌన్సిలర్

**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 17**



అచ్చంపేట మునిసిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీ రెండు వార్డులో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు సాయి నగర్ కాలనీ రెండో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి కాలనీలోని రోడ్లు మొత్తం జలమయమై గుంతలు ఏర్పడి అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరగడంతో మరియు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి ప్రత్యేక శ్రద్ధతో గుంతలు ఏర్పడిన రోడ్లపై మారము వేయించడం జరిగినది మరియు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపాలిటీ జెసిపి తో తొలగించడం జరిగినది ఈ సందర్భంగా కౌన్సిలర్ నిర్మల సుంకరి బాలరాజు మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి వస్తే దానికి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ వార్డు ఆఫీసర్ మహమ్మద్ సైదర్ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.




# బడుగు బలహీన వర్గాల నాయకుడు, అసెంబ్లీ టైగర్ ఓంకార్

## ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిళి

**కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 17**

బడుగు బలహీన వర్గాల నాయకుడు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అని ఎంసిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి కొనియాడారు. కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఓంకార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మర్రిపెల్లి మొగిళి మాట్లాడుతూ ఓంకార్ నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడారని తెలిపారు. పోడు భూములకు పట్టాలు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. బలహీన వర్గాల పక్షాన అసెంబ్లీలో గొంతుకై నిలిచారని, అందుకే ఆయనను అసెంబ్లీ టైగర్ అని పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ మండల సహాయ కన్వీనర్ జాటోత్ బిచ్చానాయక్, బానోత్ రవి, బాదావత్ శ్రీను, బోశెట్టి శ్రీను, ఉల్లి ప్రతాప్, మర్రిపెల్లి నారాయణ, నాగబెల్లి రఘు, సపావట్ లింగా, కందుకూరి రమేష్, ఉల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# భవాని మందిరంలో పూజలు



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) అక్టోబర్ :17**

సదాశివపేట లోని హట్కరి పేటలోని భవసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలోని భవాని మందిరంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మధ్యాహ్నం తీర్థ ప్రసాదంలు , మందిరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కుంకుమార్చనలో మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భవాని మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు వాదోని చంద్రశేఖర్, కమిటీ సభ్యులు అర్జున్ రావు, శ్రీనివాస్, పతంగ్ రాజు, నాగేందర్, నాగేష్, తులసి దాస్, హరి, నర్సింగ్ రావు. మరియు బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఓపెన్ జిమ్, పాత కమిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలి

## అధికారులతో కలిసి కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 17:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని పివి ఎన్ క్లైవ్ లోని కమిటీ హాల్, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు తెలిపారు. తక్షణమే స్పందించిన ముద్దం నరసింహ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు ఏ.ఈ ఉషారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... స్థానిక ప్రజలు ఓపెన్ జిమ్, పాత కమ్యూనిటీ హాల్ భవనాన్ని మరమ్మతులు



చేయించాలని తెలిపారని, తక్షణమే వాటి నిర్మాణాలను చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులకు ఆయన తెలిపారు. త్వరలోనే ఓపెన్ జిమ్, పాత కమ్యూనిటీ హాల్ ను మరమ్మతులు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నారాయణరావు, వేణుగోపాల్, సుధాకర్, విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునికి పరామర్శ

## -పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి**



రాయపర్తి మండలనికి చెందిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, డెంగ్యూ జ్వరంతో గత పది రోజులుగా హన్మకొండలోని రోహిణి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారిని హాస్పిటల్ లో పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందిచాలని ఎర్రబెల్లి దయాకర్ రావు, వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, పోగులకొండ వేణు, తదిత బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.